సాక్షి పల్నాడు

శనివారం । 24 । జూన్ । 2023



అసిస్టెంట్ కలెక్టర్లకు శిక్షణ

తాడేపల్లిరూరల్ : అసిస్టెంట్ కలెక్టర్లు తొమ్మిది మందికి విపత్తుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక రాష్ట్ర విపత్తుల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.



ఖైదీలకు వైద్య పరీక్షలు

గుంటూరు లీగల్: సుభిక్ష, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య బృందం శుక్రవారం గుంటూరు జిల్లా జైలులోని ఖైదీలకు పరీక్షలు చేసింది. రక్త నమూనాలు సేకరించింది.

పెదకోనేరులో గణేశ్ విగ్రహం



మంగళగిరి: శ్రీలక్ష్మీ నృసింహస్వామి పెద కోనేరు పూడికతీసే క్రమంలో శుక్రవారం వినాయకుని విగ్రహం బయట పడింది. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) వినాయక విగ్రహాన్ని పరిశీలించి ప్రత్యేక పూజలు చేశారు.

న్యూస్‌రీల్

377 మంది ఉపాధ్యాయులకు పోస్టింగ్స్



గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 377 మంది ఉపాధ్యాయులు పోస్టింగ్స్ పొందారు. 1998, 2008 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులను ప్రభుత్వం ఇటీవల మినిమం టైం స్కేల్ (ఎంటీఎస్) పద్ధతిపై ఉపాధ్యాయులుగా నియమించిన విషయం తెలిసిందే. తాజాగా వారికి ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో పోస్టింగ్స్ ఇచ్చారు. శుక్రవారం పాత బస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్ష భవన్‌లో డీఈఓ పి.శైలజ పర్యవేక్షణలో కౌన్సెలింగ్ జరిగింది. 227 మంది 98 డీఎస్సీ, 150 మంది 2008 డీఎస్సీ అభ్యర్థులకు పాఠశాలలను కేటాయించారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయల కనిష్ట ధర రూ.900, గరిష్ట ధర రూ.2,000, మోడల్ ధర రూ.1,400 వరకు పలికింది.

యార్డులో 30,012 బస్తాల మిర్చి విక్రయం



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 26,331 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 30,012 బస్తాల అమ్మకాలు జరిగాయి.

- నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.24 వేలు పలికింది.
- నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9 వేల నుంచి రూ.25 వేలు పలికింది.
- ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.16,500 నుంచి 22 వేలు ధర లభించింది.
- ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ. 11,500 నుంచి రూ. 24,500 వరకు ధర పలికింది.
- తాలు రకం మిర్చికి రూ.6 వేలు నుంచి రూ.14 వేలు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 12,358 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 520.00 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 900 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 808.60 అడుగుల వద్ద ఉంది.

ఆగర్భ ఆరోగ్య శ్రీమంతులు

- గర్భిణులకు ఉచితంగా టిఫా స్కాన్
- పుట్టబోయే బిడ్డ ఆరోగ్య నిర్ధారణకు ఉచిత పరీక్షలు
- ఆరోగ్యశ్రీద్వారా చేయిస్తున్న ప్రభుత్వం
- స్కానింగ్ సెంటర్లతో ఒప్పందం



టిఫా స్కానింగ్ చేయించుకునేందుకు వచ్చిన గర్భిణితో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని (ఫైల్)

గుంటూరు మెడికల్: పుట్టబోయే ప్రతి బిడ్డ ఆరోగ్యం పైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. గర్భస్థ శిశువు ఇన్‌ఫెక్షన్ల బారిన పడినా, అవయవ లోపంతో ఉన్నా పసిగట్టే టిఫా, అల్ట్రా సౌండ్ స్కానింగ్ సౌకర్యాలను ఉచితంగా అందుబాటులోకి తెచ్చింది. దీని కోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీని వర్తింపజేసింది. ఈనెల 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని గుంటూరులో స్కానింగ్ సేవలను ప్రారంభించారు.

అవయవ లోపాల నివారణే లక్ష్యం

గుంటూరు జీజీహెచ్‌లో అత్యధిక సంఖ్యలో కాన్పులు జరుగుతున్నాయి. ఇక్కడ జన్మించే శిశువుల్లో ప్రతినెలా ఓ పది మంది వివిధ రకాల అవయవ లోపాలతో జన్మిస్తున్నారు. ఇలాంటి జననాలను ముందస్తుగా నిరోధించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టిఫా స్కాన్, మరో రెండు రకాల స్కానింగ్‌లను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా చేయిస్తోంది.

టిఫా స్కాన్ ఉపయోగాలు

గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితి తెలుసుకోలేకపోవడం వల్ల శిశువులు మానసిక వికలాంగులుగా, అనారోగ్యంతోనూ పుట్టే ఆస్కారం ఉంది. కొందరు బరువు తక్కువగా పుడుతున్నారు. దీని వల్ల శిశువుల తల్లిదండ్రులు జీవితాంతం వారిని చూస్తూ మనోవేదనకు గురవుతున్నారు. గర్భంలోని పసికందుల ఆరోగ్య స్థితిని ముందుగానే తెలుసుకుని తగు చికిత్స తీసుకోవడం ద్వారా పుట్టే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారు. అందుకే ప్రభుత్వం గర్భంలోని బిడ్డ పెరుగుదలను, గుండె పనితీరును తెలుసుకునేందుకు టిఫా స్కాన్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. మెదడు, వెన్నెముక, ఛాతి, చర్మం, ఇతర అవయవాల పెరుగుదలను, ముఖం, ముఖ్యంగా గ్రహణమొర్రి సమస్యలను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్కాన్ ఉపయోగపడుతోంది. గర్భిణి 18 నుంచి 22 వారాల గర్భస్థ సమయంలో టిఫా స్కాన్ చేయించుకోవాలి. టిఫా స్కాన్‌తోపాటు రెండుసార్లు అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలూ ప్రభుత్వం ఉచితంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చేయిస్తోంది.

జిల్లాలో 11 హాస్పటళ్లలో..

జిల్లాలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుంటూరు జీజీహెచ్, తెనాలి జిల్లా ఆస్పత్రి, మంగళగిరి ఎయిమ్స్‌తోపాటు ఎనిమిది ప్రైవేటు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటళ్లలో టిఫా స్కాన్ సౌకర్యం అందుబాటులో ఉంది. ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందికి ఏవిధంగా గర్భిణుల సమస్యలను గుర్తించి ఎక్కడకు స్కానింగ్ కోసం రిఫర్ చేయాలనే విషయాలపై శిక్షణ ఇచ్చారు. మరికొన్ని స్కానింగ్ సెంటర్లతో నేరుగా ఒప్పందం చేసుకునేలా గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు ప్రభుత్వం అనుమతులు జారీచేసింది.

గర్భిణులకు వరం



రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు ఉచితంగా టిఫా స్కాన్ చేయించాలని నిర్ణయం తీసుకోవడం చాలా మంచిది. తల్లీబిడ్డ సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. టిఫా స్కాన్‌తో గర్భంలో ఉన్న బిడ్డ ఎలా ఉన్నదీ తెలుసుకోవచ్చు. ఏమైనా లోపాలు ఉంటే చికిత్స తీసుకోవచ్చు.

– డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు, డీఎంహెచ్‌ఓ, గుంటూరు.

రేపటి ఆరోగ్యవంత సమాజం కోసం..



గుంటూరు జీజీహెచ్‌లో ప్రతినెలా 5 నుంచి పది మంది గర్భిణులు వివిధ అవయవలోపాలు గల శిశువులకు జన్మనిస్తున్నారు. ఈ జననాలను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టిఫా, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా ప్రవేశపెట్టడం చాలా ప్రయోజనకరం. రేపటి ఆరోగ్యవంత సమాజమే లక్ష్యంగా సర్కారు ముందుకు సాగుతోంది.

– డాక్టర్ పోతరాజు జయంతి, గైనకాలజి విభాగాధిపతి, గుంటూరు జీజీహెచ్

విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం



జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాన్ని నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

- పాఠశాలల్లో క్షేత్రస్థాయి ఖాళీలను భర్తీ చేసేలా చర్యలు
- జెడ్పీస్థాయీ సంఘ సమావేశంలో చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

గుంటూరు ఎడ్యుకేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో ఏడు స్థాయీ సంఘ సమావేశాలు భేటీ అయ్యాయి. జెడ్పీ చైర్‌పర్సన్ చాంబర్లో 1, 2, 4, 7వ స్థాయి సంఘ సమావేశాలకు హెనీ క్రిస్టినా అధ్యక్షతన వహించారు. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యంపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం ఎంతో గొప్పదని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు సకల వసతులతో తీర్చిదిద్దడం ద్వారా పెద్ద సంఖ్యలో విద్యార్థులతో కళకళలాడుతున్నాయని కొనియాడారు. అనంతరం ఫిరంగిపురం జెడ్పీటీసీ దాసరి కత్తిరేనమ్మ మాట్లాడుతూ తమ ప్రాంతంలో అప్రకటిత విద్యుత్ కోతలు అమలవుతున్నాయని, ఇప్పటి వరకు గుంటూరు సబ్‌స్టేషన్ నుంచి జరుగుతున్న సరఫరాను నరసరావుపేటకు మార్చడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని సమావేశం దృష్టికి తెచ్చారు. కాకుమాను జెడ్పీటీసీ గుల్జార్‌బేగం కూడా విద్యుత్ కోతలపై మాట్లాడారు. జోక్యం చేసుకున్న హెనీ క్రిస్టినా మాట్లాడుతూ తమకూ విద్యుత్‌కోతల ప్రభావం ఉందని వివరించారు.

పల్నాడులో ఉపాధ్యాయుల కొరత

విద్య, వైద్యంపై జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని మారుమూల మండలాల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని వివరించారు. ఎంఈవో-2 పోస్టులను హెచ్‌ఎంలతో భర్తీ చేయడంతో హెచ్‌ఎం పోస్టులు ఖాళీగా మారాయని, వాటినీ దిగువ శ్రేణి టీచర్లతో భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 23 శాతం జెడ్పీ సాధారణ నిధులతో రోడ్లు, కాలువలు, తాగునీటి పథకాలకు సంబంధించిన 45 పనులను రూ.1.65కోట్లతో చేపట్టేందుకు హెనీ క్రిస్టినా ఆమోదించారు. ఆరు శాతం ఎస్టీ పద్దు నుంచి యడ్లపాడు మండలం సొలస గ్రామంలో రూ.10 లక్షలతో కల్వర్టు, రెంటచింతల మండలం పాలువాయిలో రూ.ఎనిమిది లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టనున్నారు. రొంపిచర్ల మండలం సంతగుడిపాడులోని ఎస్టీ శ్మశానవాటిక పునరుద్ధరణకు రూ. ఐదు లక్షలు కేటాయించారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడిలోని డాక్టర్ డి.రామానాయుడు ఇండోర్ స్టేడియంలో ప్రహరీ నిర్మాణానికి రూ.ఐదు లక్షలు మంజూరు చేశారు. గుంటూరు రూరల్ లాలుపురంలోని ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణానికి రూ.6.50 లక్షలు మంజూరు చేశారు. నాదెండ్ల, రొంపిచర్ల, దుగ్గిరాల మండలాల్లో రూ.21.74 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు, నూజెండ్ల, నిజంపట్నం, దుగ్గిరాల మండలాల్లో రూ.18 లక్షలతో ఓపెన్ డ్రెయిన్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాల పనులకు ఆమోదం తెలిపారు.

ఉద్యోగుల నేస్తం సీఎం జగన్

- ఏనాడూ వారిని విస్మరించలేదు
- సంతృప్తస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు గర్వకారణం
- కలెక్టర్ శివశంకర్, ప్రభుత్వ విప్ పీఆర్కే



గజమాలతో కలెక్టర్ శివశంకర్, ప్రభుత్వ విప్ పీఆర్కేలను సత్కరిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

మాచర్ల: "ఉద్యోగుల విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలతతో స్పందిస్తున్నారు. పేదల కోసం సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో అమలు చేస్తున్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలి. సీఎం జగన్‌కు అండగా నిలవాలి" అని కలెక్టర్ లోతేటి శివశంకర్ చెప్పారు. గురువారం రాత్రి వీవీఎస్ గార్డెన్స్‌లో ప్రభుత్వ ఉద్యోగ, వివిధ సంఘాల నాయకులతో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే), వైఎస్సార్ సీపీ యువజన విభాగం మూడు జిల్లాల కో-ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి(పీవీఆర్) ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కలెక్టర్ లోతేటి శివశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పీఆర్కే, పీవీఆర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా తొలి కలెక్టర్‌గా వచ్చిన తాను వేల మంది ఉద్యోగులు పాల్గొన్న సమావేశానికి ఎక్కడా హాజరుకాలేదని, ఈరోజు అందరితో ఆత్మీయత పంచుకునేందుకు వచ్చానని వివరించారు. పీఆర్కేతో సాన్నిహిత్యం ఉందని, ఆయన ఏనాడూ ప్రజల సమస్యల గురించి తప్ప ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కోరలేదని, ఎవరైనా సరిగా పనిచేయకపోయినా ఓనెల చూద్దాం అంటారు తప్ప ఏ ఉద్యోగి పైనా చర్య తీసుకోవాలని చెప్పని ఏకైక నేత అని కొనియాడారు. ఉద్యోగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని, సీఎం జగన్ ఉద్యోగుల నేస్తం అని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రభుత్వం ఉద్యోగుల శ్రేయోభిలాషి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఎప్పుడూ సానుకూలంగా ఉంటారన్నారు. అధికారంలోకి రాగానే 27 శాతం ఐఆర్ ఇచ్చారని గుర్తుచేశారు. రెండేళ్లు కరోనా నేపథ్యంలో అసౌకర్యం కలిగినా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశారని, డీఎస్సీ క్వాలిఫైడ్ 1998 అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చారని, ఎంఈఓ-2 పోస్టులు 675 భర్తీ చేశారని, ఆశా వర్కర్లకు రూ.10వేలకు జీతం పెంచారని పేర్కొన్నారు. 10వేల మందిని రెగ్యులర్ చేయటంతోపాటు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లను నియమించారని వివరించారు. 12వ పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేశారని చెప్పారు.

ఐదువేల మందికి ఆత్మీయ విందు

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గురజాల ఆర్డీఓ అద్దయ్య, డీఎస్పీ పల్లపు రాజు, రాష్ట్ర ఈఓల సంఘం అధ్యక్షులు గిరిరాజు నర్సింహబాబు, జిల్లా ఉద్యోగ సంఘం నాయకులు ఖాశిం, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాలిబ్ సాహెబ్, ఎలక్ట్రికల్ ఈఈ జె.హరిబాబు, మున్సిపల్ చైర్మన్ తురక కిశోర్, ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎంపీపీలు బూడిద శ్రీను, చౌడేశ్వరి, సునీత, చింతా శివరామయ్య, జెడ్పీటీసీలు మల్లు స్వామి, ఎం.శ్రీనివాసశర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడారు. అంతకు ముందు అర్చకులు అతిథులందరికీ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ పీఆర్కే చిత్రపటాలకు ఉద్యోగ సంఘాల నాయకులు క్షీరాభిషేకం చేశారు. పలువురు అతిథులు పీఆర్కే, పీవీఆర్, కలెక్టర్‌ను సత్కరించారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం ఐదువేల మందికి ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఉద్యోగులకు జ్ఞాపకలు బహూకరించారు. కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ పథకాలు

కలెక్టర్ శివశంకర్ లోతేటి

నరసరావుపేట: ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూనే, పక్కా ప్రణాళికతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, ఆయా శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ వర్చువల్ విధానంలో వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీఎం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. మండల ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో పర్యటించాలని సూచించారు. జగనన్న సురక్షను వందశాతం పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలను తీసుకెళ్లడం దీని ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లినప్పుడు చాలా ఓపికగా, సహనంతో, మర్యాదగా సమాధానాలు ఇవ్వాలని చెప్పారు. ఎంపీడీఓలు, తహసీల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్లు బృందాలుగా ఏర్పడాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలో ఒక్క ఇల్లు కూడా వదలకుండా చూడాలని, వలంటీర్లతో కలిసి సందర్శించాలని చెప్పారు. వలంటీర్లు క్రమం తప్పకుండా ప్రతి ఇంటికీ వెళ్తున్నారా లేదా పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలోనూ కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేయాలని, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లడం, రిజిస్ట్రేషన్లు చేయడం, ఏ రోజుకారోజు డేటా ఇచ్చేలా చూడాలన్నారు. జిల్లాలోని అన్నీ సచివాలయాల్లో నెట్ కనెక్టివిటీ ఉందా లేదా అనేది ఎంపీడీవోలు పరిశీలన చేయాలన్నారు. నెల రోజులపాటు జిల్లాలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల అధికారిణి మహాలక్ష్మి పాల్గొన్నారు.

తహసీల్దార్లకు మండలాల కేటాయింపు

నరసరావుపేట: ఇటీవల డెప్యూటీ తహసీల్దార్ల నుంచి తహసీల్దార్లుగా పదోన్నతి పొందిన వారికి మండలాలను కేటాయిస్తూ కలెక్టర్ ఎల్.శివశంకర్ గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్.నాగమల్లేశ్వరరావుకు యడ్లపాడు, ఎస్.దుర్గేశ్వరరావుకు బెల్లంకొండ, ఐ.సునీతకు రొంపిచర్ల, మహమద్ జియాహుల్‌హక్‌కు క్రోసూరు, ఏవీ సుధాకర్‌కు బొల్లాపల్లి, షేక్ మహమద్ హుస్సేన్‌కు మాచర్ల మండలాలను కేటాయించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సత్తెనపల్లి తహసీల్దార్ కె.నగేష్‌ను ఈపూరు తహసీల్దార్‌గా నియమించారు.

EDUCATION

ADMISSIONS

■ ఉచిత విద్య, ఉచిత వసతి SC, ST, BC, మైనార్టీ విద్యార్థులకు ANM,GNM, అనస్థీషియా, రేడియోగ్రఫి,OT,మెడికల్ ఇమేజింగ్,DMLT,మేల్ నర్సింగ్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. 8885999144

అగ్రికల్చర్ డిప్లొమా అడ్మిషన్లు

■ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కోర్సులో (2023-24) అడ్మిషన్లు కలవు. Q: 10th / ఇంటర్ ఫెయిల్, టైమ్. 2సం॥లు . Con. శారద వ్యవసాయ పాలిటెక్నిక్, మేదరమెట్ల. ✆ 83284 75757

REAL ESTATE

HOUSE FOR SALE

■ తెనాలి గంగానమ్మపేటలో 4 బెడ్ రూమ్ కలిగిన ఇల్లు అమ్మకమునకు కలదు. బస్టాండ్‌కు దగ్గరలో సంప్ర॥ ✆9966170180

■ విజయవాడ కాజా టోల్‌ప్లాజా దగ్గర 29 Acer 4BHK, గేటెడ్ కమ్యూనిటీ, రెడీ టూ మూవ్ విల్లాస్ Sft కాస్ట్ 6200/- ఆఫర్ Price 5499/- బ్యాంక్‌లోన్ సదుపాయం. అంజనాద్రి ప్రాజెక్ట్: 7995761086

PLOT FOR SALE

■ గుంటూరు-విజయవాడ హైవే కాజ దగ్గర CRDA అప్రూవ్డ్ మెగా గేటెడ్ కమ్యూనిటీలో బడ్జెట్‌లో ఓపెన్ ప్లాట్లు, విల్లాస్ కలవు. 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ 9966666034

■ సం॥కి 10వేలు ఆదాయం 10సం॥రాలు. ఎకరం 15 లక్షలు. కోరుకొండ మేదరమెట్ల హైవేకి బొగిరి దగ్గరలో మ్యాంగో పాటిలో ఎకరం 17 లక్షలు. 800 ఎర్రచందనం చెట్లతో కోట్ల ఆదాయం. 8801803689

■ గుంటూరు బస్టాండ్ 1 Km వెంకట్రావు నగర్‌లో ఫ్లాట్ తర్వాత ఆర్టీసీ కాలనీ వస్తుంది 30X40=133 దక్షిణ ఫేసింగ్ 30 ఫీట్ రోడ్, గజం రేటు 21,500/- Ph: 9491338165

■ అమరావతి రోడ్డు లాం చలపతి స్కూల్ ప్రక్కన మెయిన్‌రోడ్ దగ్గరలో 320 చ॥గ॥ స్థలం అమ్మబడును ✆ 8247076950

■ గుంటూరు బస్టాండ్ కి కేవలం 4 Kmలో NH-16 దగ్గరలో 200 గజాల ఉడా ప్లాట్ అమ్మకానికి కలదు. 9399397399, 9848555558

■ చిలకలూరిపేట-నరసరావుపేట 167A హైవే రోడ్డుకు దగ్గరగా 155 Sq.Feet రోడ్డును ఆనుకొని ఉడా అప్రూవల్ గల NR డెవలపర్స్ వెంచర్ నందు 150-250 చ॥గ॥ వరకు ప్లాట్లు కలవు. చగ॥4800 ✆7702787797, 9100565357

SERVICES

■ ఫ్రాంఛైజ్ ఆఫర్: మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి జిల్లాల వారీగా ఫ్రాంఛైజ్ ఇవ్వబడును. Mega Group Manpower & Security. Cell : 70326 10569, 70931 25169.

BUSINESS OFFER

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034424384

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) సంప్ర॥ 9659057777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ ✆ 81818 97978

MINI GEEZER

■ శ్రీ గాయత్రీ మినీ గీజర్స్ (5 sec.లో వేడి నీళ్ళు) సేల్స్ చేయుటకు డీలర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం. సంప్ర. సెల్ : 96663 32323, 95506 92836.

WANTED

■ గుంటూరు అడ్వకేట్ ఆఫీస్ నందు లీగల్ ఒపీనియన్స్ మరియు దావాలు టైపు చేయుట కొరకు అనుభవం కలిగిన స్టెనో మరియు టైపిస్ట్ అభ్యర్థులు కావలెను. మంచి జీతం కలదు. 7997979599

■ ప్రముఖ కంపెనీ నందు నరసరావుపేట, వినుకొండలలో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. అ॥ 7-డిగ్రీ(పాస్/ఫెయిల్) వయసు 30సం॥లోపు. జీ॥10,000-30,000. సంప్ర॥ 8977771666

■ గుంటూరులో ప్రముఖ కాలేజి నందు పని చేయుటకు స్వీపర్లు(ఆడవారు) కావలెను. పనిని బట్టి జీతం ఇవ్వబడును. మరియు ఉచితముగా వసతి భోజనము కల్పించబడును. 9248733340

■ గుంటూరు, బ్రాడీపేట 6/15 నందు లక్ష్మీ మీ సేవలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (పురుషులు) కావలెను. ఆకర్షణీయమైన జీతం. Q: 10th, ఇంటర్, డిగ్రీ, టైం: ఉ.9.00- సా.7.00. సంప్ర: 8686815111

■ క్లాసు ఇంచార్జులు, హాస్టల్ ఇంచార్జులు, వార్డెన్స్ గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతము: 10,000/- నుండి 18000/- వరకు ఇవ్వబడును. ఉచిత భోజనము, వసతి కల్పించబడును. విద్యార్హతలు: ఇంటర్, డిగ్రీ, వయస్సు: 23+, పనిచేయు స్థలం: మాస్టర్ మైండ్స్, 3/11, బ్రాడీపేట, గుంటూరు. 9248445648

■ గుంటూరు సిటీ నందు ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు 16 నుండి 30సం॥ గల పురుషులు, స్త్రీలు కావలెను. జీతం:8000-15000. ఫ్రీ ట్రైనింగ్, Qul:10th-MBA ✆9440353099

■ గుంటూరు కోరిటిపాడు గాంధీ బొమ్మ దగ్గర ఇండిపెండెంట్ డబుల్ B/R తూర్పుఫేసింగ్ ఇల్లు ఫ్యామిలీలకు, ఆఫీసులకు అద్దెకు కలదు. కారు పార్కింగ్ సౌకర్యం కలదు ✆7866360370

■ ఉచితం ఎలక్ట్రీషన్, కంప్యూటర్, English (3నెలలు) నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత హాస్టల్&భోజనం, Age: 18-30సం॥లోపు, Q: SSC, ITI ఆపైన ✆ 9133444985/86/88

■ An Agri based company seeks the candidates for following positions with min. 3 to 5 years experience Civil supervisors, Line / Loading & Unloading Supervisors. Computer Operators, Jr.Ele. / Mech. Helpers (Freshers can apply). 9966012593

■ గుంటూరు ఆటోనగర్‌లోని పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్, పంప్‌గర్ల్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగాకావలెను. మంచిజీతం. Day/night డ్యూటీ కలవు ✆8290408306,8074546302

■ కృష్ణాపొల్ట్రీ చికెన్ నందు పనిచేయుటకు కటింగ్ బాయ్స్, క్యాషియర్ కావలెను. ఆఫీస్ నందు పనిచేయుటకు ట్యాలీ తెలిసిన లేడీ కావలెను. తెనాలిలోకల్ వారికి మాత్రమే ✆9052290512

■ Wanted to work in a leading spinning industry near Guntur. Sr. HR executive-5-10years experience in payroll preparation, PF, ESI. Sr. Accontant-5-10y experience in accounts, should know Tally, ERP, TDS, GST. Contact: ✆8885018107 spinningindus@gmail.com

■ అజయ్ టెక్స్‌టైల్స్ నందు పనిచేయుటకు హెల్పర్లు (యువకులు)కావలెను. అర్హత:10/ఇంటర్ జీతం: 9000-9500 శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్డు, కొత్తపేట, గుంటూరు ✆8555893938

■ Wanted Sales executives for NEXA car showroom in Guntur. Experience/ Freshers in sales can apply. 9100787054

■ షోరూమ్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీతం(మేల్)15,000/ - జీతం(ఫిమేల్)12,000/- అర్హత ఇంటర్ పాస్ వయస్సు: 28-35 సం॥ లోపు, చిన్నారిలోకం షోరూమ్, లక్ష్మీపురం, గుంటూరు. సంప్ర॥ 6300435839

■ గుంటూరు బ్రాడీపేట మెయిన్‌రోడ్‌లోని Mandi Arabic Restaurant నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్టులు కావలెను. మంచిజీతం ✆ 9856595959, 9949977967

■ ట్రాక్టర్లు & వ్యవసాయ పనిముట్ల మార్కెటింగ్ చేయుటకు తెనాలి, గుంటూరు, మంగళగిరి, పిడుగురాళ్ళలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. 7995078156, 7995078163

■ గుంటూరు మంగళదాస్‌నగర్‌లోని సిమ్స్ కళాశాల నందు హాస్టల్ వార్డెన్స్ లేడీస్ / జంట్స్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర ✆9701666645, 9703754444

■ నరసరావుపేటలో మీ సేవలో ఆన్‌లైన్ వర్క్ చేయుటకు లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్రదించండి. 9052011288, 7013618982

■ ప్రముఖ సంస్థ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం:8వేలు -10 వేలు. సంప్ర॥ ✆9642094109

■ గుంటూరు నల్లపాడు, పొన్నూరు, పెదవడ్లపూడిలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, అకౌంటెంట్ -1 కావలెను.జీ:13-15వేలు.9100097782

■ గుంటూరు మంగళదాస్‌నగర్‌లోని సిమ్స్ కళాశాల నందు పనిచేయుటకు Tally నందు అనుభవం ఉన్న అకౌంటెంట్ కావలెను ✆9701666647, 9703694444

■ గుంటూరు అరండల్‌పేటలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను ✆9502924626

■ DHL International Cargo Courier Servicesలో వర్క్ చేయుటకు క్యాబిన్ క్రూ లోడింగ్ full సర్వీసెస్, Office Admin Supervisors, Ground Staff, Team Leaders కావలెను. Q: 10th to any Degree , డిప్లొమా ITI, Age: 18 to 35, Food + Room free. Salary: 25,000/- to 32,000/- Ph: 81255 60645

■ మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520.

■ Wanted Receptionist cum Telecaller with computer knowledge Manvi Solutions, Beside Kritunga Restaurant, Stabhalaga- ruvu, Guntur ✆ 98855 51345, 96422 21345

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K హైదరాబాద్ : 9640258899, విజయవాడ: 9640648899

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వైఎస్సార్ పశుబీమా పథకాన్ని ఉపయోగించుకోండి

పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, అధికారులు



కలెక్టరేట్‌లో పశు బీమా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, పశు సంవర్ధకశాఖ అధికారులు

నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అమలుచేస్తున్న వైఎస్సార్ పశుబీమా పథకాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కోరారు. ఈ మేరకు బీమాకు సంబంధించిన పోస్టర్‌ను పశు సంవర్ధకశాఖ అధికారులతో కలిసి కలెక్టరేట్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి కాంతారావు ఇన్స్యూరెన్స్ వివరాలను తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, సన్నకారు రైతులు గొర్రెలు, మేకలు, పాడిపశుపోషణపై ఆధారపడి ఉన్నారన్నారు. ప్రమాదవశాత్తూ అవి వరదలు, తుఫానులు, పిడుగుపడి, పాము కాటు, అడవిజంతువుల దాడి, అగ్నిప్రమాదం, రోడ్డు, రైలు ప్రమాదాలు, జబ్బుపడి మరణిస్తే వైఎస్సార్ బీమా పథకం వర్తిస్తుందన్నారు. ఒక్కో కుటుంబానికి ఐదు గేదెలు, ఆవులు, 50మేకలు, గొర్రెలు, పందులు ఇన్స్యూరెన్స్ చేసుకోవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీలకు 80శాతం ప్రీమియం భరిస్తాయని, ఇతరులకు 50శాతం భరిస్తాయన్నారు. మేలుజాతి పాడిగేదెలు, ఆవులు, ఎద్దులు, దున్నలు ఒక్కోదానికి రూ.30వేలు ఇన్స్యూరెన్స్ లభిస్తుందన్నారు. అలాగే నాటు పాడిగేదెలు, ఆవులు, ఎద్దులు, దున్నలు ఒక్కోదానికి రూ.15వేలు, గొర్రెలు, మేకలు, పందులకు ఒక్కోదానికి రూ.6వేలు లభిస్తుందన్నారు. జంతువులను బట్టి మూడేళ్ళ, రెండేళ్ల కాలపరిమితితో ఇన్స్యూరెన్స్ చేయించాలన్నారు. పూర్తి వివరాలకు తమ సమీపంలోని ఆర్‌బీకేలు, పశువైద్యశాలలను సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీపెట్ ప్రవేశాలకు 30 తుది గడువు

నరసరావుపేటఈస్ట్: భారత ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్) సంస్థలో డిప్లొమో కోర్సుల ప్రవేశాలకు ఈనెల 30వ తేదీ తుది గడువుగా నిర్ణయించినట్టు సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చింతా శేఖర్ శుక్రవారం తెలిపారు. విజయవాడలోని సీపెట్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి జాబ్ ఓరియంటెడ్ కోర్సులైన 3సంవత్సరాల వ్యవధి గల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమో ఇన్ ప్లాస్టిక్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్ కోర్సుకు బీఎస్సీ విద్యార్హత ఉండాలని తెలిపారు. అలాగే రెండు సంవత్సరాల వ్యవధితో డిప్లమో ఇన్ ప్లాస్టిక్ టెక్నాలజీ, డిప్లమో ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ కోర్సులలో చేరేందుకు 10వ తరగతి విద్యార్హత ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో పదో తరగతి సప్లిమెంటరీ విద్యార్థుల అభ్యర్థనల మేరకు ఫేజ్-2 ఎంట్రన్స్ టెస్ట్‌లు నిర్వహించి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. వారితోపాటు బీఎస్సీ విద్యార్హత గల అభ్యర్థులకు చివరి అవకాశం ఇస్తున్నట్టు వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు కె.సుందరరావు (9398050255)ను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

అభివృద్ధి చేసి చూపిస్తున్నాం..

- రెండు నెలల్లో బైపాస్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందిస్తాం
- బైపాస్ పూర్తి చేయకపోతే టోల్ వసూళ్లు ఆపుతాం
- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 75శాతం బైపాస్ పనులు పూర్తి చేశామని, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 10శాతం పనులు మాత్రమే జరిగాయని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కేసానుపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాసు మాట్లాడారు. 10 ఏళ్లు ఎమ్మెల్యేగా 5 ఏళ్లు అధికారంలో ఉన్న యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల బైపాస్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 75శాతం పనులు పూర్తి చేసి పిడుగురాళ్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యను కొంతమేర క్రమబద్ధీకరించామని చెప్పారు. రెండు నెలల కిందట తుమ్మలచెరువు టోల్ ప్లాజా వద్ద దీక్ష చేయటం ద్వారా బైపాస్ పనులు శరవేగంగా జరిగాయని, పిడుగురాళ్ల సమీపంలో రైల్వేట్రాక్ మీద ఆర్‌ఓబీ నిర్మాణం రైల్వే అధికారులు పరిశీలించకపోవటం వలన మరో 2 నెలల గడువును క్యూబ్ అధికారులు అడిగారని ఎమ్మెల్యే కాసు తెలిపారు. ఆగస్టు చివర నాటికి బైపాస్ పనులు పూర్తి చేయకపోతే నిర్దాక్షిణ్యంగా టోల్ వసూళ్లు ఆపుతామని చెప్పారు. పిడుగురాళ్ల బైపాస్ గురించి టీడీపీ నాయకులు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని, టీడీపీ అధికారంలో ఉన్నని రోజులు బైపాస్‌ను పట్టించుకోకపోవటమే కాక నియోజకవర్గంలో ఒక కళాశాల, మెడికల్ కళాశాల, కనీసం వెయ్యి ఇళ్లపట్టాలు, చివరకు ఒక్క ఇంటికి కూడా నీళ్లు ఇవ్వలేకపోయారని ఆయన ధ్వజమెత్తారు. అభివృద్ధిని మేము చేస్తుంటే గుంటూరులో కూర్చొని సోషల్ మీడియాలో అసత్యాలు యరపతినేని చేయిస్తున్నారని, శాశ్వతంగా యరపతినేనిని ప్రజలు గుంటూరులోనే కూర్చోబెడతారని ఎమ్మెల్యే కాసు చెప్పారు.

ఏసీబీ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మహేంద్ర



నగరంపాలెం: అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) గుంటూరు అదనపు ఎస్పీ (ఏఎస్పీ)గా ఎం.మహేంద్ర నియమితులయ్యారు. గుంటూరు మెడికల్ కళాశాల రోడ్‌లోని ఏసీబీ కార్యాలయంలో శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను పలువురు అధికారులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఆయన 2012 గ్రూప్-1 పోలీస్ అధికారి. శ్రీకాకుళం జిల్లా డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ, ఏఎస్పీగా ఉద్యోగోన్నతి పొంది, ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ అవినీతి జరిగినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రేత ముఠా

- పెద్ద మొత్తంలో స్వాధీనం
- కోనసీమకు చెందిన వ్యక్తి ప్రధాన సూత్రదారుడిగా గుర్తింపు

నరసరావుపేటటౌన్: పల్నాడు జిల్లాలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను నరసరావుపేట టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. యడ్లపాడు మండలంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డికి అందింది. దీంతో నరసరావుపేట డీఎస్పీ కేవీ. మహేష్ ఆధ్వర్యంలో బృందాన్ని ఏర్పాటు చేశారు. యడ్లపాడు వెళ్లిన పోలీస్ అధికారులు అక్కడ అక్రమంగా గంజాయి కలిగిన తిమ్మాపురం వాసిని అదుపులోకి తీసుకున్నారు. అతను ఇచ్చిన సమాచారంతో నరసరావుపేటలోని చంద్రబాబునాయుడు కాలనీ, కోటప్పకొండకు చెందిన మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు మూడు కిలోల గంజాయి నిల్వలను స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది. పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురు నిందితులకు కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నాడని తెలుసుకున్న పోలీసు బృందం అతని కోసం అక్కడికి వెళ్లి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. కొన్నేళ్లుగా కోనసీమ నుంచి గంజాయిను నరసరావుపేట, చిలకలూరిపేటకు తీసుకొచ్చి చిన్నచిన్న పొట్లాలుగా తయారు చేసి విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. గంజాయి ఏ మార్గం ద్వారా తరలిస్తున్నారన్న విషయంపై ఆరా తీస్తున్నారు. అదే విధంగా అక్రమ గంజాయితో పట్టుబడ్డ నిందితుల వద్ద లభ్యమైన ఫోన్‌నెంబర్ల ఆధారంగా గంజాయి వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉందన్నా కోణంలో డీఎస్పీ దర్యాప్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate

ఎ.ఆర్.ఎం బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఫోన్: 8331011695, 0866-2486566, ఇ-మెయిల్ ఐడి: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిర/చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన [illegible] ... స్థిర/చరాస్తుల [illegible] తేది 10.07.2023 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన [illegible] ... స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 10-07-2023, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ ఖాతా నెం. 209272434 కు తేది: 07.07.2023, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.

క్రమ సం.	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు M/s బాలాజీ కలర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న వారు బలుసు వెంకట నరసమ్మ మరియు కల్లిక నాగమల్లేశ్వరి.	రూ. 39.32 లక్షలు	గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, [illegible] ... 200 చ.గజాల ఖాళీ నివాస స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 16.00 లక్షలు	రూ. 1.60 లక్షలు
2	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ యాతం రాఘవేంద్ర రెడ్డి	రూ. 284.59 లక్షలు	ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ & మండలం, [illegible] ... డోర్ నెం. 4-77, సేల్‌డీడ్ నెం. 2306/2013, తేది 01-11-2013 ప్రకారం [illegible] పేరునగల 263.33 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 6.00 లక్షలు	రూ. 60,000/-
3	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ సాయి శ్రీ కాటన్ కార్పొరేషన్, [illegible]	రూ. 252.50 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] ... సేల్ డీడ్ 3520/2015, తేది: 21.01.2015 ప్రకారం [illegible] ... 871.20 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 14.00 లక్షలు	రూ. 1.40 లక్షలు
4	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ విజయసాయి కాటన్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ [illegible] సురేష్ కుమార్. కమర్షియల్ ట్యాక్స్ బకాయి: రూ. 2,71,08,230/-	రూ. 2204.50 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] ... డాక్యుమెంట్ నెం.3937, తేది 17.07.2009 ప్రకారం [illegible] పేరునగల 4544 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 69.00 లక్షలు	రూ. 6.90 లక్షలు
5	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ [illegible] కాటన్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం [illegible]	రూ. 1379.74 లక్షలు	గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, [illegible] ... డాక్యుమెంట్ నెం. 2105/2013, తేది 09.05.2013 ప్రకారం [illegible] ఎ. 1.00 సెంట్లు లేదా 4840 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 28.00 లక్షలు	రూ. 2.80 లక్షలు
6	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ శ్రీ సాయి పద్మావతి ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ వి. నాగ పద్మావతి.	రూ. 413.99 లక్షలు	ఆస్తి నెం-1: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూరు [illegible] ... డాక్యుమెంట్ నెం. 2156/2013 ప్రకారం [illegible] పేరునగల 266.66 చ.గజాల విస్తీర్ణంతో ప్లాట్ నెం. 87. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 5.00 లక్షలు	రూ. 50,000/-
			ఆస్తి నెం-2: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్ డిస్ట్రిక్ట్ & మండలం, మార్టూరు గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నం. 200/6, [illegible] ... 435.60 చ.గజాల విస్తీర్ణంతో ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.00 లక్షలు	రూ. 40,000/-
7	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ బాలాజీ కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ [illegible] శ్రీనివాస రెడ్డి	రూ. 666.45 లక్షలు	గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, [illegible] ... కలిపి మొత్తం 526.92 చ.గజాలు లేదా 440.50 చ.మీ.ల ఖాళీ స్థలం సేల్ డీడ్ నెం. 4170/2014 ప్రకారం [illegible] హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.90 లక్షలు	రూ. 89,000
8	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ నటరాజ కాటన్ మిల్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీమతి [illegible]	రూ. 424.03 లక్షలు	గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, [illegible] ... డాక్యుమెంట్ నెం.5282/2016 ప్రకారం [illegible] పేరునగల ఎ 1.10 సెంట్ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం	రూ. 33.66 లక్షలు	రూ. 3.37 లక్షలు
9	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ [illegible] కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ [illegible]	రూ. 338.58 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] ... డాక్యుమెంట్ నం. 3030/2018 ప్రకారం [illegible] 3630 చ.గజాల ఖాళీ భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 102.91 లక్షలు	రూ. 10.30 లక్షలు
10	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ [illegible]	రూ. 617.18 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] ... సేల్ డీడ్ నెం. 4867/2018 ప్రకారం [illegible] పేరునగల 220 చ.గజాల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.36 లక్షలు	రూ. 43,600/-
11	గుంటూరు మెయిన్ బ్రాంచ్ శ్రీ సాయి కాటన్ ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ [illegible] (ఋణగ్రహీత) & [illegible] (హామీదారు).	రూ. 278.39 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, [illegible] ... 200 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 21.96 లక్షలు	రూ. 2.20 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, [illegible] ... 200 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. * ఈ ఆస్తుల అమ్మకం SA 343/2019 మరియు SA 370/2018 ఫలితానికి లోబడి ఉంటుంది.	రూ. 21.60 లక్షలు	రూ. 2.16 లక్షలు
12	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సాయి వినాయక కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ [illegible]	రూ. 367.80 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] ... సేల్ డీడ్ నెం. 412/2014, తేది: 27.01.2014 ప్రకారం [illegible] పేరున గల 264.00 చ.గజాల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 14.97 లక్షలు	రూ. 1.50 లక్షలు
			ఆస్తి నెం.2: [illegible] ... 3447/2006, తేది 07.09.2006 ప్రకారం [illegible] ఎ. 2.65 సెంట్లు (ఎ. 2.25 సెంట్లు + ఎ. 0.40 సెంట్లు) వ్యవసాయేతర భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 118.06 లక్షలు	రూ. 11.81 లక్షలు
13	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ [illegible] ప్రొప్రయిటర్ శ్రీ [illegible] మరియు హామీదారు: శ్రీమతి [illegible]	రూ. 371.20 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] ... డాక్యుమెంట్ నెం. 1354/2016 ప్రకారం [illegible] పేరునగల 242.60 చ.గజాల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 7.86 లక్షలు	రూ. 0.79 లక్షలు
14	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సాయి కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ [illegible]	రూ. 492.49 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, [illegible] ... ప్లాట్ నెం.71, డి. నెం. 1104, సేల్ డీడ్ నెం.3868/2015 ప్రకారం [illegible] పేరున గల 211 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.00 లక్షలు	రూ. 80,000/-
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, [illegible] ... ప్లాట్ నెం. 66, డి. నెం. 249/2.. [illegible] సేల్ డీడ్ నం.7770/2014 ప్రకారం [illegible] పేరునగల 214 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 11.00 లక్షలు	రూ. 1.10 లక్షలు
			ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, [illegible] ... ప్లాట్ నెం.67, [illegible] ... 225.89 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 11.00 లక్షలు	రూ. 1.10 లక్షలు
			ఆస్తి నెం-4: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] ... ప్లాట్ నెం.70, డి. నెం. 1104, సేల్ డీడ్ నం.3862/2015 ప్రకారం [illegible] పేరునగల 211 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.00 లక్షలు	రూ. 80,000/-
			ఆస్తి నెం-5: గుంటూరు జిల్లా, [illegible] ... సేల్ డీడ్ నెం.1922/2006 ప్రకారం [illegible] పేరునగల 200 చ.గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.40 లక్షలు	రూ. 34,000/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 03.07.2023 , ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ విజయవాడ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695, 0866-2486566.
రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, విజయవాడ కలెక్షన్ అకౌంట్ నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0006682 కు తేది: 07.07.2023, సా॥ 4.30 గం. లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని, బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.

తేది: 19.06.2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్